THE PORTAL FOR NRI COMMUNITY IN USA
తెలుగు టైమ్స్
WWW.TELUGUTIMES.NET
మనవాళ్ళ మనభాష

## గాంధీ జీవితం స్ఫూర్తిదాయకం - నిక్కీహేలీ

డల్లాస్‌లోని మహాత్మా గాంధీ మెమోరియల్ ప్లాజాను ఐరాసలోని యూఎస్ రాయబారి నిక్కీ హేలీ సందర్శించారు. 'గాంధీ జీవితం అందరికీ సూర్తిదాయకం. ఆయన గురించి తరతరాలకూ తెలిసే విధంగా అమెరికాలో ఆయన స్మారకం చిహ్నం ఏర్పాటు చేయడం అభినందనీయం. గాంధీజీ




అనుసరించిన సిద్ధాంతాలు, సూత్రాలు చాలా గొప్పవి. ప్రపంచంలోని గొప్పవ్యక్తుల్లో ఆయనకు చిరకాల స్థానం ఉంటుంది' అని నిక్కీహేలీ కొనియాడారు. అనంతరం మెమోరియల్ నిర్మాణానికి నడుం బిగించిన డా.ప్రసాద్‌ను హేలీ అభినందించారు.

డా. ప్రసాద్ మాట్లాడుతూ... భవన నిర్మాణాన్ని ప్రారంభించినప్పుడు హేలీ సౌత్ కరోలినా ప్రాంత గవర్నర్‌గా పనిచేశారని, నాలుగు సంవత్సరాల తర్వాత యూఎస్ రాయబారి హోదాలో ఆమె ఇక్కడకి రావడం సంతోషంగా ఉందని తెలిపారు. అందరి సహకారంతో దాదాపు 10లక్షల డాలర్లు ఖర్చు చేసి అమెరికాలోని అతి పెద్ద గాంధీజీ మెమోరియల్ నిర్మించామని తెలిపారు. 2014 అక్టోబరు 2న గాంధీ జయంతి రోజున గాంధీ ముని మనవడు సతీష్ ధుపేలియాతో ఈ భవనాన్ని ప్రారంభించామని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంజీఎంఎన్‌టీ బోర్డు డైరెక్టర్లు రావు కాల్వల, కమల్ కౌషల్, జాన్ హమ్మండ్, తయ్యబ్ కుందవాలా, పియూష్ పటేల్, నరసింహ భక్తుల, కుంతేష్ చోక్సీ, షబ్నం మొగ్దిల్, జాక్ గోద్వానీ, మేయర్ రిక్ స్టోఫర్, ప్రోటెం మేయర్ అల్లాన్ మేఘర్, సిటీ మేనేజర్ క్రిస్ హిల్మన్, పార్క్స్, రీక్రియేషన్ డైరెక్టర్ జోసెఫ్ మోసెస్ తదితరులు పాల్గొన్నారు.